https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం/జనవరి/20/2023
https://vijayamdaily.com

# పొంగులేటి కాంగ్రెస్‌కు రండీ..

- -మాజీ ఎంపీని కాంగ్రెస్ కు ఆహ్వానించిన సీఎల్పీనేత భట్టి
- - కాంగ్రెస్ గుండెల్లో పెట్టుకుంటుందన్న భట్టి
- -బీఆర్ఎస్ సభలో కనిపించని బిజెపి వ్యతిరేక ఎజెండా
- - బిజెపిని కట్టడి చేయడం కాంగ్రెస్ తో నే సాధ్యం
- - వామపక్షాలు కాంగ్రెస్ తో కలిసి పయనించాలి
- -పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానిస్తున్నా
- -ఖమ్మం మీడియా సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

మిగతా 2లో..



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాలని, ఆయన్ను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, ఆయన్ను కాంగ్రెస్ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కోరారు. అవకాశవాద రాజకీయాలు చేస్తూ, ప్రజలను మాటలతో నిలువున మోసం చేస్తున్న బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలకు చరమగీతం పాడాలంటే, కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరారు. దేశ సంస్కృతిని, సంపదని, స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి తయారు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలను దహించి వేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎజెండా

# సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లాలోని పలు కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, జనవరి 19(విజయంన్యూస్):

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టర్ స్థానిక 43వ డివిజన్ లోని రేవతి సెంటర్ కమ్యూనిటీ హాల్, 37వ డివిజన్ లోని పాత మునిసిపల్ కార్యాలయం, రఘునాథపాలెం మండలం వివి పాలెం, చింతకాని మండలం వందనం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించి, నమోదులు జాగ్రత్తగా చేపట్టాలని అన్నారు.

మిగతా 2లో..



# మున్నేరు పైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు లైన్ క్లియర్..

ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు రూ.180 కోట్లు మంజూరు.
దుర్గం చెరువు తరహాలో నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం.
నిధుల విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు.
ఫలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి.

వివరాలు 2లో..



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

లాభం వచ్చినప్పుడు నేనంటే నేనే ఆ పనిచేశానని, నా వల్లనే ఆ పని వచ్చిందని, కష్టం వస్తే నేను కాదు.. నాకసలే సంబంధం లేదని చెప్పు కోవడం రాజకీయ నాయకుల్లో హాట్ టాఫిక్ గా మారిన అంశం ఖమ్మంలో జరిగింది. ఖమ్మం ప్రజల చిరకాల స్వప్నమైన మున్నేరు నది పై మరో వంతెన నిర్మాణం కల ఎట్టకేలకు నెరవేరే సమయం రానే వచ్చింది.. మున్నేరు పై తీగల వంతెనను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

మిగతా 2లో..

# తీగల వంతెన క్రిడెట్ ఎవరిది.?

-నా వల్లనే అంటే నావల్లనే అంటూ మంత్రి, ఎంపీల ప్రకటనలు
-విచిత్రంగా కనిపించిన మీడియా ప్రకటనలు





# పొంగులేటి కాంగ్రెస్‌కు రండీ..




(మొదటిపేజీ తరువాయి)

ఇస్తామని జరిగిన ప్రచార ఆర్భాటానికి తగ్గట్టుగా ఖమ్మం బిఆర్ఎస్ సభలో ఈ దేశానికి, కనీసం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పనికొచ్చేటువంటి ఎజెండా కూడా కనిపించలేదని సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. గురువారం ఖమ్మం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏరాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి ఆర్భాటంగా నిర్వహించిన సభలో దేశానికి దశ, దిశ ఇచ్చే ఎజెండా లేకపోవడంతో పాటు ప్రజలు ఆశించినవి కూడ ప్రకటించకపోవడం విచారకరమన్నారు. బిజెపిని కట్టడి చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. జాతులు, కులాలు, ప్రాంతాలు, మతాల పేరిట ప్రజలను విభజించి, విద్వేషాలను రెచ్చగొట్టి, ఘర్షణలు సృష్టించి, రక్తపాతంతో రాజాకీయలబ్ధి పొందాలని చూస్తున్న బిజెపి నేడు దేశానికి పెనుసవాల్ గా మారిందని అందోలన వ్యక్తం చేశారు. దేశానికి పెను సవాల్ గా మారిన బిజెపిని కట్టడి చేయడం జాతీయ స్థాయిలో బలమైన పుణాదులు కలిగి ఉండి, లౌకికతత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందన్నారు. బిజెపిని కట్టడి చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యమయ్యే అవకాశం ఉన్నందున దేశ ప్రయోజనాల దృష్టా వామపక్ష పార్టీలు కాంగ్రెస్ తో కలిసి ప్రయాణం చేస్తే బావుంటుందని విజ్ఞపి చేశారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ లోకి రావాలని మీడియా సాక్షిగా ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ లోకి రావడానికి తాను అడ్డుగాలేనని విలేకరులు అడిగిన ప్రశ్నకు భట్టి సమాధానం ఇచ్చారు.

ప్రజాసమస్యల ఊసే లేని బిఆర్ఎస్ సభ

ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలో గిరిజనలు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్య పరిష్కారం గురించి బిఆర్ఎస్ సభలో ప్రస్తావనే లేదన్నారు. తెలంగాణలో ప్రతి జిల్లాకు యూనివర్శిటి ఉందని, కానీ ఖమ్మం ఉమ్మడి జిల్లాకు యూనివర్శీటి ఇప్పటి వరకు ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. యూనివర్శిటి ప్రకటన చేయాలని కోరినప్పటికి సీఎం కేసీఆర్ పట్టించుకోకపోవడం తగదన్నారు. పేదల ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి సభలో ఊసే ఎత్తలేదన్నారు. విభజన చట్టం హక్కుగా పొందిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై కేంద్రంతో పోరాటం చేయాలని కోరినప్పటికీ దీని గురించి మాట్లాడనే లేదన్నారు. సింగరేణి బొగ్గు గనులను ప్రయివేటీకరణ చేస్తున్న బిజెపి చర్యలకు ఏలా అడ్డుకట్ట వేస్తారో సీఎం కేసీఆర్ స్పష్టత ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ఆనేక సమస్యల గురించి కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ గారికి వినతి పత్రం ఇచ్చానని చెపారు. వాటిని పరిగణలోకి తీసుకొని సీఎం కేసీఆర్ వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి

దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ హాయంలో ఏర్పాటు చేసిన సంస్థలు, వ్యవస్థలు, ప్రణాళికలు, ప్రజాస్వామ్య బలోపేతానికి వేసిన పుణాదులు, మిశ్రమ ఆర్థిక విధానాలు తీసుకొచ్చి దేశం పురోగమనం సాధించేందుకు కాంగ్రెస్ చేసిన కృషి ఫలితమేనని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ఆనేక సంస్థలకు అధిపతులై దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారంటే దేశంలో కంప్యూటర్ రెవల్యూషన్ తీసుకొచ్చిన స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధి గొప్పతనమే అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి హరిత విప్లవం, పాడిని అభివృద్ధి చేసి శ్వేత విప్లవం, నీలి విప్లవం, బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణల అమలు, గరిభీ హఠావో నినాదం, ప్రభుత్వ విద్య సంస్థల్లో చదువుకున్న పేదలకు, సామాన్యులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, ఇతర సర్వీసు రంగాల్లో భారత్ అగ్రగామిగా నిలబడటానికి కాంగ్రెస్ తీసుకొచ్చిన అభివృద్ధి పథకాలు కారణమన్నారు.

ఈ నెల 26 నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర

సాధించుకున్న లౌకిక వ్యవస్థను, సామ్యవాద విధానాలకు ఇబ్బంది పెడుతున్న బిజెపిని దూరం పెట్టడానికి రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 30న శ్రీనగర్ ముగుస్తున్నందన పెద్ద సభ నిర్వహిస్తున్నారని చెప్పారు. దేశంలోని ప్రజాస్వామిక వాదులు, లౌకిక వాదులు కాంగ్రెస్ చేసే ప్రయత్నంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా ఈ నెల 26 నుంచి రెండు నెలల పాటు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర మొదలవుతుందన్నారు. బ్లాక్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు రెండు నెలల పాటు నిర్వహించే హాత్ సే హాత్ జోడో యాత్రలో ఇంటింటికి వెళ్లి రాహుల్ గాంధి సందేశాన్ని వినిపించి దేశాన్ని కాపాడుకుందామని విజ్ఞప్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు, భావా జాలాన్ని ప్రచారం చేసి హాత్ సే హాత్ జోడో యాత్రలో ప్రజలను భాగస్వాములను చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు రెండు నెలల పాటు కష్టించి పని చేయడానికి కార్యకర్తలు సమయాత్తం కావాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,టిపిసిసి ఉపాధ్యక్షులు ,మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సయ్యద్ హుస్సేన్, నగర బి సి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మున్నేరు పైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు లైన్ క్లియర్..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరాభివృద్ధి లో భాగంగా నగరం విస్తరించిన తరుణంలో ప్రజా రవాణా ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే నగరంలో నాయబజార్ వద్ద మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి వంతెన కు ప్రత్యామ్నాయంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు నూతన తీగల వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం పరిపాలన ఉత్తర్వులు జారీ చేసింది. గత గత సంవత్సరాల ఆగస్టు నెలలో ఇక్కడ నూతన బ్రిడ్జి నిర్మించాలనే ఉద్దేశంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్యమంత్రి కేసీఅర్ దృష్టి కి తీసుకెళ్లారు. తరచూ ట్రాఫిక్ జామ్ లు, రోడ్డు వెడల్పు తక్కువ ఉన్న కారణంగా ప్రమాదాలు, వర్షాకాలంలో వరద ఉధ్రుతికి మున్నేరు బ్రిడ్జి ప్రమాదకరమా మారడం ఇలా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనల దృష్ట్యా నూతన బ్రిడ్జి నిర్మించాలని మంత్రి పువ్వాడ ప్రతిపాదించారు. నిన్న ఖమ్మం భహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఅర్ మంత్రి పువ్వాడ విజ్ఞప్తిని గుర్తు చేసుకుని, మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రకటించిందే తడువుగా మంత్రి స్వయంగా దగ్గరుండి నేడు పరిపాలనా ఉత్తరువులు మంజూరు చేయించారు. సుదీర్ఘ కాలంగా ప్రజల చిరకాల స్వప్నంగా ఉన్న మున్నెరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో లైన్ క్లియర్ కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం బ్రిడ్జి 420 మీటర్ల పొడవు ఉండగా 300 మీటర్లు కేబుల్ పై నిలువగా 120 మీటర్లు ఆర్సీసీ పై ఉండనుంది. నిర్మాణం పూర్తి అయితే ప్రజా రవాణా కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, రాకపోకలు సాఫీగా సాగనున్నాయి. హైదరాబాద్ దుర్గం చెరువు పై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి తరహాలో ఖమ్మం మున్నేరుపై రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఅర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నగర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# తీగల వంతెన క్రిడెట్ ఎవరిది.?

(మొదటిపేజీ తరువాయి)

గురువారం తెలంగాణ ప్రభుత్వం తీగల వంతెనకు రూ.183 కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేశారు. బుధవారం ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు హాజరైన సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించిన విషయం పాఠకులకు తెలిసిందే..అయితే అన్ని వరాలు ఇస్తూనే ఖమ్మం మున్నేరుకు మరో బిడ్జి నిర్మాణం కావాలని అడుగుతున్నారు, ఈ వంతెనను కూడా మంజూరు చేస్తానని సీఎం కేసీఆర్ సభావేదిక సాక్షిగా ప్రకటించారు. ఆయన ప్రకటించి 24గంటల సమయం పూర్తి కాకుండా తీగల వంతెనను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలన పరమైన జీవోను విడుదల చేశారు. దీంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇదంతా బాగానే ఉంది కానీ తీగల వంతెన నావల్లనే వచ్చింది. నేను సీఎం చుట్టు ప్రదక్షణలు చేస్తేనే మంజూరు చేశారని ఒక వైపు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆఫీస్ నుంచి మరో వైపు పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు నుంచి మరో ప్రకటన విడుదలైంది. ఇద్దరు నేనంటే నేనే సీఎంతో మాట్లాడి, ఆఫీసుల చుట్టు తిరిగి మంజూరు చేయించుకొచ్చానంటూ ప్రకటనలు చేశారు. తీగల వంతెన ఎవరి వల్ల వచ్చింది, ఎవరు చెబితే సీఎం కేసీఆర్ మంజూరు చేశారో తెలియదు కానీ బయట ఇద్దరు నేతల ప్రకటనలు కొంత మేరకు చర్చాంశ్చనీయంగా మారిందనే చెప్పాలి. తీగల వంతెన నేను సీఎం చుట్టు తిరిగితే మంజూరు చేశారని నామా నాగేశ్వరావు ప్రకటన విడుదల చేస్తే, తీగల వంతెనను అడగ్గానే మంజూరు చేసిన సీఎం కేసీఆర్ ధన్యవాదాలు చెబుతున్నానని, నేను అడగ్గానే గంటల వ్యవధిలో మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన సీఎం కు ధన్యవాదాలు అంటూ సీఎం కేసీఆర్ ఆఫీస్ నుంచి ప్రకటన రావడం గమనర్హాం. ఈ ప్రకటనతో కార్యకర్తలు కొంత ఆందోళన చెందారనే చెప్పాలి. అయితే తీగల వంతెన ను మంజూరు చేయించిన క్రిడెట్ ఎవరికి ఇవ్వాలో అర్థం కావడం లేదు. మరీ సీఎం కేసీఆర్ ఏవిధంగా, ఎవరి క్రిడెట్ ఇస్తారో..? చూడాల్సిందే.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 55 బృందాలను ఏర్పాటుచేసి, 100 రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేపట్టేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు అనగానే కంటి చూపు పరీక్ష అనే తేలిక భావం ఉంటుందని, కానీ ప్రతి మనిషికి కంటి చూపు ఎంత అవసరం అనే విషయాన్ని గుర్తించాలని ఆయన తెలిపారు. నివారించదగ్గ అంధత్వాన్ని మనం పరీక్షలు చేసుకొని వెంటనే నివారించు కోవాలని ఆయన అన్నారు. శిబిర నిర్వహణ విషయమై ముందస్తుగా విస్తృత ప్రచారం చేయాలని, ప్రజల సమీకరణ చర్యలు పకడ్బందీగా చేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పని చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. మాలతీ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, వైద్యాధికారులు డాక్టర్ నాగమణి, డాక్టర్ ప్రేమలత, డాక్టర్ వెంకటనరసయ్య, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం ఎంపిడివో రామకృష్ణ, కార్పొరేటర్ క్లెయిమేట్, వందనం సర్పంచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలందరికీ కంటివెలుగు



**సత్తుపల్లి, జనవరి 19 (విజయం న్యూస్)**

సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా సంక్షేమ కార్యక్రమం ఈ కంటి వెలుగు పథకం అన్నారు. సకాలంలో ద్రుష్టి లోపాన్ని గుర్తించి కళ్ళ జోడు వాడితే ఆపరేషన్లు తగ్గుతాయి అని, ప్రజలందరికి స్క్రీనింగ్ చేయించి కళ్ళజోడు, ఆపరేషన్ కార్యక్రమాన్ని ఉచితంగా చేపట్టే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. ఖమ్మం వేదికగా సాగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే స్పూర్తితో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా తన రాష్ట్రంలో ప్రవేశ పెట్టనున్నట్లు సభలో చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు. మన తెలంగాణలోనే తయారైన అత్యంత ప్రమాణాలతో కూడిన కళ్లద్దాలను మన ప్రజలకు ఉచితంగా అందచేయనున్నట్లు పేర్కొన్నారు. 60రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో ప్రజలందరు పాలుపంచుకోవాలని కోరారు. నేరుగా ప్రజల వద్దకు వచ్చి వెలుగు ప్రసాదిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. తెలంగాణలో 3మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవని. ఈరోజు జిల్లాకి ఒకటి చొప్పున 33వచ్చాయన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వ ఎంత చిత్తశుద్ధితో ఉందో దీనిని బట్టే అర్థం అవుతుందని చెప్పారు. అత్యంత ప్రజధారణ కలిగిన నాయకుడిగా దేశం వ్యాప్తంగా ముందుకు వెళు_న్న నాయకుడు మన కేసీఆర్ అన్నారు. మన రాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు మన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేదంటే తెలంగాణ రాష్ట్రంలో కలపాలి అని కోరుకుంటున్నారన్నారు. దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈరోజు బి. ఆర్. ఎస్ స్థాపించటం జరిగింది తప్ప స్వప్రయోజనాల కోసం కాదని చెప్పారు. దేశ వ్యాప్తంగా దళిత బందు, ఉచిత విద్యుత్ అమలు చేయాలను ప్రత్యేకంగా చెప్పటం జరిగింది. నిన్న ప్రారంభమైన మన కలెక్టరెట్ ను చూసి మిగతా ముఖ్యమంత్రులు వాళ్ళ సెక్రటరియట్ లా ఉంది అని తెలిపారు. ఖమ్మం జిల్లా పై కుడా ప్రత్యేక ద్రుష్టి పెట్టి సమగ్ర ప్రణాళికను ఖరారు చేస్తున్న ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

**ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

ఖమ్మం ఆవిర్భావ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడ ఇబ్బంది, అంతరాయం కలగకుండా విధులు నిర్వహించిన ఉన్నంతధికారుల నుండి కింది స్థాయి ఉద్యోగుల వరకు ముఖ్యంగా పోలీసు శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా జిల్లాలో ప్రతి ఒక్క ప్రజా ప్రతినిదికి ఫోన్ చేసి ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన మీ నియోజక వర్గ ప్రజలకు, కార్యకర్తలకు ధన్యవాదాలు చెప్పామన్నారు. నిన్న బహిరంగ సభలో ప్రతి ఒక్క కార్యకర్తకు సహకరించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాధికా గుప్తా, మునిసిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు ఉమా మహేశ్వర రావు, పీఏసీఎస్ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కమీషనర్ కే. సుజాత, కౌన్సిలర్లు వీరపనేని రాధిక బాబీ, చాంద్ పాషా, మేకల భవానీ, వల్లభనేని ప్రవీణ్, అద్దంకి అనీల్, నాయకులు మోనార్క్ రఫీ, మల్లూరు అంకంరాజు, కంటే అప్పారావు, మందపాటి రవీంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

# బిజెపి వ్యతిరేక శక్తులతో పనిచేస్తాం

**రాష్ట్రాల హక్కులను గుంజుకుంటున్న కేంద్రం**

**మతాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతుంది**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**చంద్రుగొండ జనవరి 19 ( విజయం న్యూస్ ):-**

దేశంలో బిజెపి వ్యతిరేక శక్తులతో పనిచేస్తామని, మతాల మధ్య చిచ్చు పెడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అరపించారు. గురువారం చంద్రుగొండలో ఇటీవల చనిపోయిన సిపిఎం సీనియర్ నాయకుడు వంకాయలపాటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అడ్డుపడుతుందని, రావాల్సిన నిధులు రాకుండా కొర్రీలు పెడుతుందని విమర్శించారు. కమ్యూనిస్టులు బలంగా లేరనే ఆరోపణ సరి కాదని, ఓట్లు,సీట్లు మాకు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలపై పోరాటమే మాకు ఏకైక ఎజెండా అని స్పష్టం చేశారు. దేశంలో కమ్యూనిస్టుకు భవిష్యత్తు లేదని బిజెపి విమర్శిస్తుందని కమ్యూనిస్టులు ఈ దేశంలో లేకపోతే భవిష్యత్తు ఏంటని దేశ ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చక్కటి పథకాలు ఉన్నాయని, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల పాటు ఉచిత కరెంటు, ఇలా అనేకం ఉన్నాయన్నారు. మౌలిక సదుపాయాలు కల్పన %శీ%లో ప్రభుత్వాలు కొంత వెనుకబడుతున్నాయని, అదే కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న దేశాల్లో మౌలిక వసతులు ఉన్నాయన్నారు. అందులో విద్య, వైద్యం ప్రధానమైనవి అన్నారు. దేశంలో ధనిక, పేద లేకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.



ప్రజా ఆరోగ్యం పై కేంద్రం ఎక్కువ నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాల స్థాయిలో పోత్తులు ముగిశాక దేశస్థాయిలో బిజెపిని వ్యతిరేకించే ఫ్రంట్, లేక ఇతర ప్రత్యామాయ కూడబెడతామన్నారు. 1/70 చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేదని, సీరియల్ నివాసం ఉంటున్న గిరిజనతరులకు పొజిషన్ సర్టిఫికెట్లతో న్యాయం చేయవచ్చు అన్నారు. ఏజెన్సీలో నివసించే హక్కు గిరినేతలరకు ఉంటుందని, అలా లేదని హక్కు ఏ ఒక్కరికి లేదన్నారు. ఏజెన్సీలో అన్ని ప్రభుత్వ పథకాలు గిరిజన, గిరిజననేతరుల కు అవకాశాలు ఇవ్వాలన్నారు. ఖమ్మంలో జరిగిన టిఆర్ఎస్ ఆవిర్భావ సభతో మోడీ లో వణుకు మొదలైంది అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్, అన్నవరపుసత్యనారాయణ, మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, యాస నరేష్, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డికులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలి..

**మణుగూరు జనవరి 19( విజయం న్యూస్)**

రెడ్డికులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని రాష్ట్ర రెడ్డి జాగృతి అధ్యక్షులు పిట్టా శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు విచ్చేయటంతో శ్రీ భార్గవ ఆటో మొబైల్స్ హీరో షోరూం ఆవరణం లో రెడ్డి సమాఖ్య నాయకులు కలిసి పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే ఈ డబ్ల్యూఎస్ సాధించామన్నారు. అదే విధంగా రెడ్డి కార్పొరేషన్ ను కూడా సాధించుకుందామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా రెడ్డికులస్థులు అందరూ ముందుఉండాలన్నారు. అనంతరం రెడ్డి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర రెడ్డి జాగృతి అధ్యక్షులు పిట్టా శ్రీనివాసరెడ్డి, అమ్మ న్యూస్ ఛానెల్ సీఈవో కంది రామచంద్రారెడ్డి, సినీ నిర్మాత మందాడి అరవిందరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి,ఎస్. వెంకటేశ్వరరెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్ ),యూటి రెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి, అశోక్ రెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, అవినాష్ రెడ్డి,శ్యామల రామిరెడ్డి, శ్రీలత రెడ్డి బంకు శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే కంటివెలుగు లక్ష్యం

**ఎంపీపీ బానోత్ పార్వతి.**



**చంద్రుగొండ, జనవరి19(విజయం న్యూస్ ):**

పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే కంటి వెలుగు కార్యక్రమం లక్ష్యమని ఎంపీపీ బానోత్ పార్వతి అన్నారు. గురువారం స్థానిక రైతువేదిక నందు ఏర్పాటు చేసిన కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఆమె లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కంటివెలుగుకార్యక్రమం అద్భుతమైందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలకు నిదర్శమని, రెండు సార్లు ఈ కార్యక్రమాన్ని పెట్టి ప్రతి పేదవానికి వైద్యం అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విద్యాలత, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, జెడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, జిల్లా పరిషత్కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, ఎంపీటీసీ దార వెంకటేశ్వరరావు,పంచాయతీ ఉపసర్పంచ్ బాబురావు, మెడికల్ ఆఫీషర్ కనకం తనూజ, మండలప్రత్యేకాధికారి సంజీవరావు, తహసీల్దార్ వర్సా రవికుమార్, ఎంపిడీఓ అన్నపూర్ణ,వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం



**ఏన్కూర్, జనవరి 19 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని ఆరికాయలపాడు మేడేపల్లి గ్రామాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి జడ్పిటిసి బాదావత్ బుజ్జి ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయాల దగ్గర మూడు రోజులపాటు ఈ కంటి పరీక్షలు జరుగుతాయని అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా తొలిరోజు పలువురికి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజయ్ కుమార్, ఎండిఓ అశోక్, తహసిల్దార్ ఖాసీం, సర్పంచులు వెంకట ముత్తమ్మ, గంగా రత్నం, ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు, కంటి వెలుగు ఇన్చార్జ్ శివరాజ్, డాక్టర్ రాములు, శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ప్రయాణికులతో బస్సులు కిటకిట

**ఏన్కూర్, జనవరి 19 (విజయం న్యూస్)**

ప్రయాణికులతో బస్సులన్నీ గురువారం కిటకిటలాడాయి. బుధవారం ఖమ్మం లో జరిగిన బిఆర్ఎస్ భారీ సభతో బస్సులు లేక చాలామంది తమ ప్రయాణాలను వాయిదా వేసుకొని గురువారం ఒక్కసారిగా అందరూ ప్రయాణాలు చేయడంతో బస్సులన్నీ కిటకిటలాడాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు ఆయా ప్రాంతాల్లోనే గురుకుల పాఠశాలకు, హాస్టళ్లకు వెళ్లే విద్యార్థులు వారి తల్లి తండ్రులతో ప్రతి బస్సు నిండిపోయింది. బస్టాండ్ లేక ఏన్కూర్ ప్రధాన రోడ్డు పెద్ద సంఖ్యలో ప్రయాణికులు నిలబడి బస్సుల కోసం వేచి చూడడంతో రోడ్డు రద్దీగా మారిపోయింది.



## రామవరం 6వ వార్డులో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించిన : ఎమ్మెల్యే వనమా



**కొత్తగూడెం జనవరి 19(విజయం న్యూస్ ):-**
రామవరం 6వ వార్డ్ లో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించి, ప్రజలకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకమైన కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణలో ప్రవేశపెట్టే పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయట్లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ రఘు, ఎమ్మార్వో రామకృష్ణ, డిస్టిక్ కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి పర్శునాయక్, డిప్యూటీ డిహెచ్ఎంఓ మణికంఠ రెడ్డి, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి ఇమ్మానియేల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్వరి. డాక్టర్ రాము, పీఎంఓ తరుణ్, కౌన్సిలర్ జమలయ్య, బిఆర్ఎస్ నాయకులు గౌస్, దొమ్మేటి నాగేశ్వరరావు, మజీద్, సూరిబాబు, ఆవునూరి చంద్రయ్య, పితాని సత్యనారాయణ, రాజేందర్, డైరెక్టర్ అశోక్, కూరగాయల శీను, కొయ్యాడ శీను నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం




**తిరుమలాయపాలెం, జనవరి 19 (విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం గురువారం, పి డి ఎస్ యు ,పి వై ఎల్ . పి ఓ డబ్ల్యు, అరుణోదయ, ప్రజా సంఘాల చే ది: 13 ,14 ,15 తేదీలలో నిర్వహించిన, క్రీడా పోటీలలో బహుమతులు పొందిన పిండిప్రోలు జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు కబడ్డీలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ బహుమతి అందించారు కబడ్డీలో రెండో బహుమతి పొందిన విద్యార్థులకు కెప్టెన్ మేకల నంద కుమార్, ఐతనబోయిన మహేందర్ జట్టుకు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా తిరుమలయపాలెం మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు బహుమతి అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు ఐకమత్యాన్ని మనిషికి శారీరికంగా మానసికంగా దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు పాలకులు, విద్య, వైద్యాన్ని, నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ గ్రామ కార్యదర్శి పరికేపల్లి మధు, గోకినపల్లి బోసు. ప్రజాపంథా గ్రామ నాయకులు, రాయల రాజా. పి డి ఎస్ యు పాలేరు డివిజన్ అధ్యక్షులు రేపాకుల శ్రీకాంత్, మండల కార్యదర్శి రావిండ్ల గురుమూర్తి, ధనియాకుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టిస్తుంది

### -జన చైతన్యానికి నిదర్శనం ఖమ్మం సభ

**ఏన్కూర్, జనవరి 19 (విజయం న్యూస్)**
ఖమ్మం లో 5 లక్షల మందితో జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభ దేశంలో ప్రభంజనం సృష్టిస్తుందని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి అన్నారు. గురువారం విజయం న్యూస్ తో మాట్లాడుతూ.... రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీలు తాతా మధు, పల్లా రాజేశ్వర్ రెడ్డి లు తో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధి రెడ్డి, ప్రజాప్రతినిధులు కృషితో బహిరంగ సభ విజయవంతమైందని జన చైతన్యానికి ఈ సభ నిదర్శనం అని అన్నారు. దేశవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్, దళిత బంధు, రైతు బీమా అమలు అగ్నిపత్ రద్దు, ఎల్ఐసి ని ప్రభుత్వ పరం చేయడం మహిళా రిజర్వేషన్ ని అమలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు తదితర వాటిని సీఎం కేసీఆర్ ప్రకటించడం దేశంలోనే ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. దేశంలోనే ప్రజలకు సుపరిపాలన అందించడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం వైపు దేశం యావత్తు చూస్తుందని, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, తెలంగాణ సంక్షేమ పథకాలను పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని అమలు చేసేందుకు ముందుకు వస్తున్నాయని డాక్టర్ చంద్రావతి తెలిపారు. సభ విజయవంతం చేసినందుకు ప్రజలకు డాక్టర్ చంద్రావతి కృతజ్ఞతలు తెలిపారు.



# పాలేరు గడ్డ వైయస్ షర్మిల అడ్డా

**తిరుమలాయపాలెం, జనవరి 19 (విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం గురువారం పిండిప్రోలు గ్రామంలో వైయస్సార్ డిపి యూత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు పాలేరు గడ్డ వైయస్సార్ షర్మిల అడ్డా రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని వైయస్సార్ టిపి యువజన విభాగం మండల కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ అన్నారు ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో యువతీ యువకులంతా కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండి పాలేరు నియోజకవర్గం లో పోటీ చేస్తున్న వైయస్సార్ షర్మిల ను అఖండ భారీ మెజారిటీ గెలిపించి ముఖ్యమంత్రిని చేసేందుకు యువతీ యువకులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గడ్డం వీరబాబు, కట్ల రాము, కొండమీది సతీష్, దొడ్డ కోటి, దామల్ల సాయి, మహేష్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు



## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన



ఖమ్మం : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజకవర్గాల్లోని పలు మండలాలను సందర్శిస్తానన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ తాతా మధు సోదరునీ కుమారుడి మృతి



**తిరుమలాయపాలెం, జనవరి 19 (విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన యువకుడు బెంగళూరు నగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు,ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోదరుడు తాత విశ్వేశ్వరరావు నాగమణి దంపతుల కుమారుడైన తాత అఖిల్( 27 ) బెంగళూరులో సాఫ్ట్ వేర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు ఇట్టి క్రమంలో గురువారం ఎప్పటిలాగే విధులకు హాజరయ్యేందుకు ఉదయం తన కారులో బయల్దేరి వెళుతుండగా మార్గమధ్యంలో టిప్పర్ అతివేగంగా వచ్చి కారుని ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న అఖిల్ అక్కడికక్కడే మృతిచెందాడు కాగా అఖిల్ మృత్యువాతతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది అఖిల్ అంతక్రియలు శుక్రవారం పిండిప్రోలు గ్రామంలో జరుగుతాయని ఎమ్మెల్సీ తాతా మధు కుటుంబ సభ్యులు తెలిపారు

## బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం పట్ల హర్షం

### తాత మధుని సన్మానించిన కృష్ణ చైతన్య

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
నలుగురు ముఖ్యమంత్రులతో, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఖమ్మం గుమ్మాన బిఆర్ఎస్ బహిరంగ సభ విజయ వంతం కావడంతో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ను బీఆర్ఎస్ యువజన జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య ఘనంగా సన్మానించారు. బహిరంగ సభ సక్సెస్ కు జిల్లాకు ఇన్ చార్జ్ గా వచ్చిన ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, గాయత్రిరవి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిదులు, మాజీ ఎమ్మెల్యేలు కష్టపడి పనిచేశారని, అందుకే ఇంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చారని అన్నారు. సభ సక్సెస్ కావడంతో సీఎం కేసీఆర్ నేరుగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతామధు, గాయత్రి రవికి పోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆ విధంగా జన సమీకరణ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సభ సక్సెస్ కోసం కష్టపడిన జిల్లా అధ్యక్షుడు తాతామదుసూదన్, నగర కమిటీ అధ్యక్షుడు పగడాల నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరమేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ, యువజన విభాగం ఖమ్మం నగర ఉపాధ్యక్షులు బలుసు మురళీకృష్ణ, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కమర్తపు మురళి, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.



# పేటరాణి బుసబుసలు

**దెయ్యాలు వేదాలు వల్లించడమంటె ఇదేనంటూ నెటిజన్ల విమర్శలు.**

**చిన్నబాబు చెంతకు హుటాహుటిన పరుగో పరుగు.**

**బాబు పక్కా ప్లాన్ తో తెరపై యాక్షన్.**

**రహదారినా.!అడ్డ దారినా.!!వేసి చూడాల్సిందే.!!!**

***ధర్మో రక్షతి రక్షితః***
***ధర్మాన్ని నీవు రక్షిస్తే అది నిన్ను రక్షిస్తుంది. ధర్మాన్ని నీవు భక్షిస్తే అది నిన్ను శిక్షిస్తుంది. జనన మరణ తారతమ్యాల నడుమ ఊగిసలాడే మనుగడకై సాగే పోరాటంలో కక్షలు, కుట్రలు, కుతంత్రాలు ఎందుకనేది నానుడి మాట. నీతులు ఆచరించే వారికే బోధించే అర్హత ఉంటుంది. పలుకు ధర్మం.. మార్గం అధర్మం. పేట రాణి సమర్థింపు మాటలను నెటిజెన్లు దెయ్యాలు వేదాలు వల్లించడమంటే ఇదేనంటూ విమర్శలకు దిగుతున్నారు.***



నూగురు వెంకటాపురం/జనవరి 19/విజయం న్యూస్:–
పేట రాణి నిజ స్వరూపం విజయం దినపత్రికలో ప్రచురితం కావడంతో నాగు పాములా బుసలు కొడుతూ పూనకంతో ఊగుతుందట. విపరీతమైన క్రోధాన్ని ఎవరిపై ప్రదర్శించాలో సమంజసం కాక సతమతమవతున్నట్లుగా సమాచారం. విషయం బయటకు పొక్కడంతో హుటా హుటిన గూటిలోని చిన్న బాబు చెవిలో ఊదేందుకు పరుగిడినట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ఇంకేముంది ఇద్దరు కలిసి దీర్ఘాలోచనలో పడ్డారట. చింతించ వద్దని, తొందరపాటు వద్దని, ఎటువంటి నిర్ణయాలు తీసుకోకుండా తటస్థంగా ఉండమని చిన్న బాబు సలహాలు, సూచనలు సూచించారని కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. పక్కాగా ప్లాన్ సిద్ధం చేసి తెరపై యాక్షన్ చేద్దామనడంతో రాణి కాస్త కుదుటపడినట్లుగా విశ్వసనీయ సమాచారం. ఆ విధంగా బాబు మాటలతో తిరుగు ప్రయాణం బట్టి పేటలోని ఇంటికి చేరి ఆలోచనలో మునిగి తేలుతుందని కొందరు సన్నిహితుల పలుకు. ఏదేమైనప్పటికీ చేసిన తప్పు తెలుసుకుంటే పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం ఉండదని, చేసిన తప్పులను గ్రహించి సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తేనే జీవితానికి అర్థం లభిస్తుందని పెద్దల సత్య వాక్కు. ఇతరులకు చిచ్చుపెట్టే మనస్తత్వం తనదని గ్రహించిన ఆ లేడీ కొద్దిగా చిన్నతనంగా భావించిందట. తప్పులను ఎరిగి కొంచెం విచారణ చెందినట్లు కొందరు చెప్పుకొస్తున్నారు. ఇకకైనా తప్పులను గ్రహించి సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తుందా? మరల తప్పు మీద తప్పు చేస్తూ శత్రువులను పెంచుకుంటుందా? అన్న విషయాలు తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# పేద ప్రజల కోసమే కంటి వెలుగు కార్యక్రమం

### "ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్"

**తిరుమలాయపాలెం, జనవరి 19 (విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని జోగులపాడు, రఘునాథపాలేం గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు మండల పరిధిలోని జోగులపాడు, రఘునాథపాలేం గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ వైద్యులకు, వైద్య సిబ్బందిలకు పలు సూచనలను ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండో విడత ఘనంగా ప్రారంభించిందని పేద ప్రజల కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యొక్క ముఖ్య లక్ష్యమనీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సామాన్య ప్రజలు కార్పొరేట్ వైద్య సంస్థల ఫీజులు చెల్లించలేక నాణ్యమైన వైద్య చికిత్సలు పోందలేకపోతున్నారనీ, పేద ప్రజల కోసమే తెలంగాణ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నదని, వైద్యాధికారులు కంటీ వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, గడపగడపకు వేళ్లీ అర్హులైన వారందరికీ వైద్య సేవలు అందించేందుకు కృషిచేయాలని,మండలంలోని ప్రతి గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు నిర్వహించీ రెండోవిడత కంటీ వెలుగు కార్యక్రమాన్నీ విజయవంతంచేయాలని వైద్యులకు



కోరారు కార్యక్రమాల్లో మండల స్పెషల్ అధికారి జేడిఎ విజయ నిర్మల, కో ఆప్షన్ సభ్యులు
సైఫుద్దీన్, స్థానిక జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్, వైద్యాధికారులు డాక్టర్ వసుంధర,రామరావు స్థానిక సర్పంచ్ లీంగన్న,నిరుడు దేవ భగ్యమ్మ, ఎంపీటీసీ సభ్యులు అంబేద్కర్, ఎల్.రజిత, వార్డు మెంబర్లు , మండల నాయకులు సైదా, వైద్య సిబ్బందులు, ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ సీబ్బందులు, స్థానికప్రజలు పాల్గొన్నారు

## క్రీడలు అభివృద్ధికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట.

### ప్రభుత్వ విప్ రేగా.



**అశ్వాపురం, జనవరి 19, (విజయం న్యూస్)**
మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15వేల రూపాయల నగదును విజేతలకు అందజేశారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర సర్కార్ పెద్ద పీట వేస్తున్నదని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. గెలిచినప్పుడు పొంగిపోకుండా ఓడినప్పుడు కుంగిపోకుండా యువత ప్రతిదానిని స్వీకరించి తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలను అవరోధించాలని, యువత పెడదారి పడకుండా క్రీడలలో పాల్గొనడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడలు గ్రామాలలో ఎప్పుడు జరిగిన వాటికి నా ప్రోత్సాహం ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడాకారులకు అండగా నిలవాలని, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు.

## రాములమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ.



**అశ్వాపురం, జనవరి 19,(విజయం న్యూస్)**
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనల మేరకు మండలంలోని అమెర్ధ కాలనీ గ్రామానికి చెందిన బండారి సీతరాములమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని గురువారం ఆమె పార్థివ దేహానికి వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ నాయకులు సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోమండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గజ్జెల లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, అమెర్ధ పంచాయితీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరుగు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఇరుగు నాగారాజు, యువజన విభాగం నాయకులు నజీర్ షోను, మోదుగు వంశీ, మేకల భాస్కర్ పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నుంచి విధులు షూరు

### కలెక్టరేట్ లో శాఖలకు గదులు కేటాయింపు

**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**
సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్లు మదుసూదన్, స్నేహలత మొగలి, డీఆర్వోలతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన ఉధ్యోగులు విధులు నిర్వహించారు. అంతకంటే ముందుగా శాఖలకు కేటాయించిన గదులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పరిశీలించారు. గురువారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో శాఖల కార్యాలయాలను సందర్శించి. అధికారులు, సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో సమీకృత జిల్లా కార్యాలయ భవన



సముదాయంలో విధులు నిర్వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విధులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఖజానా కార్యాయంలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించి నిర్వహణకు జిల్లా ఖజానా శాఖ అధికారులకు సూచనలు చేశారు..అదనపు కలెక్టర్ ఎన్. మదుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా ఖజానా శాఖ అధికారి సత్యనారాయణ,



కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్ గోపాల్, సహాయ కోశాధికారి విజయకుమార్, రవీందర్ తదితరులు ఉన్నారు

# కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జనవరి 19(విజయంన్యూస్):**
కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అధికారులతో కంటి వెలుగు, సముదాయంలో కార్యాలయాల నిర్వహణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అధికారులు కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నమోదు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు క్యూ, వేచివుండు ఏర్పాట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెప్మా, స్వయం సహాయక బృందాలు ప్రజల సమీకరణ విషయంలో ఉదయం, మధ్యాహ్నం పూటలుగా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో గురువారం 55 శిబిరాలు నిర్వహించి 5,615 మందికి పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కో శిబిరంలో రోజుకు కనీసం 150 మందికి పరీక్షలు చేసేలా జన సమీకరణ చేయాలన్నారు. కంటి వెలుగుపై ఆడియో సందేశంతో విస్తృత ప్రచారం చేయాలన్నారు. శిబిరాల్లో రోజువారి కళ్ళాద్దాల పంపిణీని తెలియపర్చి, వారికి కావాల్సిన ఇండెంట్ ను ముందస్తుగా సమర్పించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా చేసినట్లు, విజయవంతానికి ఇచ్చిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని శాఖలు ఒకే గొడుగు క్రింద పనిచేస్తున్నట్లు, ఒకరికొకరు సహకరిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఇంకనూ తరలింపు చేపట్టని కార్యాలయాలు వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని, నేటి నుండి కార్యాలయాలు క్రొత్త ప్రాంగణంలో నిర్వహించాలని ఆయన తెలిపారు. సమయపాలన పాటించాలని, వంద శాతం సిబ్బంది హాజరును జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. కాలపరిమితి దాటిన ఫైళ్లు, ఫర్నిచర్ ఖండం చేయాలని ఆయన తెలిపారు. పార్కింగ్ కు కేటాయించిన స్థలంలోనే వాహనాల పార్కింగ్ చేయాలని ఆయన అన్నారు. సముదాయంలో ఏర్పాటు చేసిన క్రేచే (%జ=జుజఎజు%) ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సముదాయంలో అన్ని రకాల వసతులు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో ఎన్. శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**కంటి వెలుగును పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ స్నేహలత**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా కంటి పరీక్షలు నిర్వహించేందుకు వైద్య అధికారులు చొరవచూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి తెలిపారు. గురువారం వైరా మండలం వైరా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, తాటిపుడి సబ్ సెంటర్ కంటి వెలుగు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసారు. కంటి పరీక్షల నమోదు, నిర్వహణ, కళ్లజోళ్ల పంపిణీ ప్రక్రియ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. వైద్య సిబ్బంది కంటి వెలుగు కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని, కేంద్రాలకు వచ్చే వారికి వెయిటింగ్ సౌకర్యం సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రజల సమీకరణకు ఉదయం, మధ్యాహ్నం పూటకు వచ్చేలా నిర్దేశిత షెడ్యూల్ చేయాలన్నారు. కంటి వెలుగు కేంద్రాల పరిధిలో వారికి కంటి వెలుగు వైద్యపరీక్షల సమాచారం తెలియజేయాలని, 100 రోజుల్లో కేంద్రాల పరిధిలో వారందరికి పరీక్షలు నిర్వహించాలని ఆమె అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట డా. కోటి రత్నం, వైద్య అధికారులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభ సూపర్ సక్సెస్

**-భారీగా తరలివచ్చిన జనంతో కిటకిటలాడిన సభా ప్రాంగణం**
**-జాతీయ నేతలను మెప్పించిన ఖమ్మం ప్రజలు**
**-విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**
**-విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ,**
**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతామధుసూదన్**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నామని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతామధుసూదన్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లక్ష్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానికంను చూస్తుంటే మాకే అశ్చర్యమేసిందని అన్నారు. గురువారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తాతామధుసూదన్ మాట్లాడుతూ సభ నిర్వహణ బాధ్యతలు నిర్వహించి అడుగడుగున పర్యవేక్షిస్తూ అన్నీ తానై జిల్లా నాయకులను ముందుకు నడిపించిన రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి, ఎంపీ నామ నాగేశ్వరరావుకి, రాజ్యసభ సభ్యులు పార్థసారథి రెడ్డికి, వద్దిరాజు రవిచంద్రకి జిల్లా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు..నాడు స్వయం రాష్ట్ర సాధనకై ఉద్యమంలో నేడు సంక్లిష్టంలో పడ్డ దేశ రక్షణకై అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ కి మద్దతు తెలియజేస్తూ వారికి స్వచ్ఛందంగా తరలివచ్చి బాసటగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానికానికి జిల్లా పార్టీ తరపున ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున సభా ప్రాంగణానికి తమ నియోజకవర్గ ప్రజలను వారితోనే కలిసి కదిలి వచ్చిన ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, సండ్ర వెంకట వీరయ్యకి, వనమా వెంకటేశ్వర్లు, కందాల ఉపేందర్ రెడ్డి, మెచ్చ నాగేశ్వరరావుకి, రాములు నాయక్ కి, హరిప్రియ నాయక్ కి, జడ్పీ చైర్మన్ కమల్ రాజుకి పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు దోహదపడ్డ రాష్ట్రస్థాయి చైర్మన్ లకు, జడ్పీటీసీలకు, ఎంపీటీసీలకు కార్పొరేషన్ చైర్మన్ లకు, సర్పంచులకు, కార్పొరేటర్లకు, వార్డు మెంబర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సభా ప్రాంగణంలో వాలంటరీగా సేవలందించిన యువజన విభాగం నాయకులకు, ముస్లిం మైనార్టీ నాయకులకు, వివిధ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు జిల్లా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.మీడియా సమావేశం అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లా అగ్ర నాయకులను సమన్వయం చేస్తూ ఎనలేని కృషిచేసిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు కి ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య యువజన విభాగం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ప్రసన్న లక్ష్మీ, జిల్లా యువజన అధ్యక్షులు కృష్ణ చైతన్య, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, పార్టీ సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, కార్పొరేటర్ కమర్తపు మురళి తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, శేషు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవి కిరణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## అణుశక్తి ఉద్యోగుల జాతీయ సమైక్య ఆవిర్భావ దినోత్సవం.



**అశ్వాపురం,జనవరి 19,(విజయం న్యూస్)**
మండల కేంద్రంలోనిఅణుశక్తి ఉద్యోగుల జాతీయ సమైక్య 25వ ఆవిర్భావ దినోత్సవ సభ గురువారం గౌతమి నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జెండాను ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాద్య కేశవరావు ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యక్షుడు ఎం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కేశవరావు మాట్లాడుతూ ఉద్యోగ హక్కులను కాపాడుతూ, న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ సమైక్యతో కలిసి ముందుకు సాగుతుందని చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గడ్డం రమేష్ మాట్లాడుతూ 1977 నుంచి అణుశక్తి విభాగంలో జరుగుతున్న కార్మిక ఉద్యమాల గురించి తద్వారా ఆవిర్భవించిన జాతీయ సమాఖ్య గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రిస్ (జి), కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బి.సీతారాములు, నాయకులు రాజేందర్, కీర్తి శ్రీనివాస్, బాల, సూపర్వైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు, నాయకులు రాజేశం, మోహన్ బాబు, , జైసన్, వేణుగోపాల్, పోతురాజు శ్రీనివాసరావు, కూరపాటి శ్రీనివాసరావు, జక్కుల రామచంద్రరావు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వెలుగు శిబిరం ప్రారంభం.

**అశ్వాపురం, జనవరి 19, (విజయం న్యూస్)**
నేటి నుంచి ఏప్రిల్ 3 కు వరకు జరిగే ఉచిత కంటి వెలుగు శిబిరాలను మండల కేంద్రంలోని రైతు వేదిక, తురుమల గూడెం గ్రామంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఎక్కడ నివసిస్తున్న, కంటి సమస్యలు ఉన్నవారు మన వద్ద జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉచిత కంటి శిబిరంలో మందులు, కళ్లద్దాలు ఉచితంగా ఇవ్వబడునని, ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా పరీక్షలు చేయగలరని, ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్రవారి గూడెం గ్రామ సర్పంచ్ ఇస్లావత్ కమల, అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద, , ఉప సర్పంచ్ భూక్య చందులాల్, ఎంపీటీసీ తుళ్లూరి గంగాభవాని, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్, మండల స్పెషల్ ఆఫీసర్ భానోత్ వీరన్న, డివిల్ పిఓ పవన్ , తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో వరప్రసాద్, మండల మెడికల్ ఆఫీసర్ సంకీర్తన, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరహరి , ఎంపీఓ భూక్య శ్రీనివాస్, ఎంఈఓ వీర స్వామి, సిహెచ్ఓ కాంతమ్మ, సుందరి, హెల్త్ సూపర్వైజర్ రాజమ్మ, వార్డు సభ్యులు గాదె కేశవరెడ్డి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆప్టోమెట్రిస్టులు అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గ్రామపంచాయతీ కార్యదర్శి సగ్గుర్తి కృష్ణ చైతన్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా చరిత్రలో ఇంతటి సభా ఎప్పుడు జరగలేదు

**-విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**-గొప్ప సభని ఖమ్మం లో నిర్వహించే అవకాశం ఇచ్చిన కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**-విలేకర్ల సమావేశంలో తెలిపిన రాష్ట్ర మంత్రి అజయ్ కుమార్**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ అవిర్భవ భారీ బహిరంగ సభ సూపర్ డూపర్ హిట్ అయ్యిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జయప్రదం చేయటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి అజయ్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం హైదరాబాద్ బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో జరిగిన ప్రెస్మీట్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి గొప్ప బహిరంగ సభలో ఖమ్మంలో నిర్వహించే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం ప్రజలందరికీ నిజమైన సంక్రాంతి బుధవారం జరిగింది అని అజయ్ అన్నారు. సభ జయప్రదం కావడానికి అహర్నిశలు ఖమ్మంలోనే ఉంటూ టీం లీడర్ గా అందర్నీ కార్యముకులుగా చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావుకి మరియు కోఆర్డినేట్ చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సహకరించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు ఎంపీలు నామ నాగేశ్వరరావు,వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, హరిప్రియ, రేగ కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు,మెచ్చ నాగేశ్వరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎమ్మెల్సీతాత మధు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని గార్లలతో పాటు అశేష జనవాహిని రావడానికి పని చేసిన ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, మంత్రులకు అజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ నాయకులు ఖమ్మం సభ ద్వారా దేశానికి దిశా నిర్దేశం చేయడం ఖమ్మం ప్రజల అదృష్టం అని మంత్రి అజయ్ స్పష్టం చేశారు. కేవలం పది రోజుల్లో ఏర్పాట్లు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నిత్యం కవరేజ్ అందించిన మీడియా మిత్రులకు మంత్రి పువ్వాడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారీ బహిరంగ సభ తో పాటు నూతన సమీకృత కలెక్టరేట్ భవనాల ప్రారంభోత్సవం మరియు కంటి వెలుగు రెండో దశ ప్రారంభించుకోవటం మంచి పరిణామం అని మంత్రి అజయ్ అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కు 24 గంటల కరెంటు గురించి సందేహాలు ఉంటే ఎక్కడైనా కరెంటు తీగను పట్టుకోవాలని సభతో దేశ రాజకీయాలే కాదు ఖమ్మం రాజకీయాలు కూడా మారుతాయి అని మంత్రి అజయ్ స్పష్టం చేశారు.

మర్చిపోలేని సభ ఇది: రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి.. ఖమ్మం సభ మరచిపోలేని సభ, కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించిన సభ. ఈ సభ పాత్ర దారులు, సూత్ర దారులకు శిరస్సు వహించి నమస్కరిస్తున్నాం. కరీంనగర్ సభ 2001 లో తెలంగాణ ఏర్పాటు కు బాటలు వేసినట్టే ఖమ్మం సభ జాతీయ రాజకీయాల్లో మార్పులకు నాంది కానుంది ప్రగతి శీల శక్తుల కలయిక కు ఖమ్మం సభ బాటలు వేసింది. ఎవరేమనుకున్నా ఖమ్మం సభ చాలా పద్ధతిగా జరిగింది. దేశ సంపదను ఇద్దరు గుజారాతి లు మరో గుజారాతీ కి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఆటలు చెల్లవు గాక చెల్లవు అని ఖమ్మం సభ సందేశం ఇచ్చింది. ఖమ్మం సభ విజయాల పరంపర ను నమోదు చేసుకుంది. తెలంగాణ లో ఉచిత విద్యుత్ ను ఇస్తున్నట్టే దేశ వ్యాప్తంగా ఇస్తాం. విద్యుత్ రంగాన్ని కూడా ఆదానీ కి కట్టబెట్టే కుట్ర జరుగుతోంది దీన్ని కూడా ఉద్యోగులతో కలిసి ప్రతిఘటిస్తాం.

రైతుల ఆందోళనలకు బీ ఆర్ ఎస్ మద్దతు ఇస్తుంది. ఖమ్మం సభ ఆరంభం మాత్రమే. ఢిల్లీ రాజకీయాల్లో బీ ఆర్ ఎస్ కచ్చితమైన మార్పు దిశగా అడుగులు వేస్తుంది. 2014 లో ధనవంతుల జాబితాలో ఆదానీ ది 604 ర్యాంకు..ఇపుడు మొదటి స్థానానికి ఎలా ఎగబాకారు.. బీజేపీ నేతలు చెప్పాలి. ఆధారాలు లేకుండా అవినీతి పై ఆరోపణలు చేసే వారి గురించి మాట్లాడలేము. బండి సంజయ్ కు వ్యవసాయం గురించి కరెంటు గురించి ఏం తెలుసు సభ లో ఎంత మంది జనాలు ఉన్నారో బయట అంతమంది జనాలు ఉన్నారు. బీ ఆర్ ఎస్ ప్రబలమైన శక్తిగా మారడానికి ఖమ్మం సభ బాటలు వేయబోతోంది. ఖమ్మం సభ తో బీజేపీ కి జిల్లాలో స్థానం లేదని తేలిపోయింది. బీజేపీ కి ఖమ్మం లో డిపాజిట్లు కూడా రావు... ఖమ్మం లో బీ ఆర్ ఎస్ పదికి పది స్థానాలు రావడం ఖాయమని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాంత్రికిరణ్, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి తదితరులు హాజరైయ్యారు.

# దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ విస్తరణ

**-ఖమ్మంలో భారీ భహిరంగ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు..**

**-ఎన్డీఏకు భవిష్యత్ ప్రత్యామ్నాయమే బీఆర్ఎస్ పార్టీనే**

**-విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు.**

**-ఖమ్మం కు తీగల వంతెన మంజూరు పట్ల కేసీఅర్ కు క్షీరాభిషేకం.**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని భారతదేశ వ్యాప్తంగా విస్తరించే దిశగా భారత రాష్ట్ర సమితి అడుగులు వేస్తుందని వక్తలు పునరుద్ఘాటించారు. ఖమ్మంలో బుధవారం జాతీయ తొలి మహాసభ విజయవంతం అవడం పట్ల జరిగిన భారీ భహిరంగ సభను విజయవంతం చేయడం పట్ల వీడీవోస్ కాలని లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, జిల్లా నాయకులు ఆర్ జేసీ కృష్ణా, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, లు మాట్లాడారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) పార్టీ ఆవిర్భావ సభకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు, రైతు ప్రతినిధులు హాజరుకావడం ఖమ్మం చరిత్రలో మరిచిపోలేనిదని, నేడు దేశ వ్యాప్తంగా ఖమ్మం గూర్చి చర్చ జరుగుతుందన్నారు. ఇది దేశ స్థితిగతులను మార్చిన సభ అని, నేడు దేశంలోని అనేక మంది ఖమ్మం సభ గురించి ఆసక్తిగా చర్చిస్తున్నారని ముఖ్యమంత్రి కేసీఅర్ నేతృత్వంలో యావత్ దేశ వ్యాప్తం సంక్షేమం అందుతుందని, రానున్న రోజుల్లో డ్ ఢిల్లీ పీఠంపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తోంది అని ధీమా వ్యక్తం చేశారు.కని విని ఎరుగని రీతిలో సభకు వచ్చారని, ఉచించినదాని కంటే ఎక్కువ సంఖ్యలో సభకు జనం హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, హరీష్ రావు నేతృత్వంలో సభ విజయవంతం అయిందని, ముఖ్యమంత్రి కేసీఅర్ నాయకత్వ%శీ%లో ఇదే స్ఫూర్తితో ఖమ్మంలో పార్టీ పిలుపు మేరకు మంత్రి పువ్వాడ నాయకత్వంలో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించినా విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం నగరాభివృద్ధికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శక్తివంచన లేకుండా అహర్నిశలు తపిస్తున్నరని, ప్రజల సంక్షేమం పట్ల వారి చిత్తశుద్ధికి హాట్సఆఫ్ అన్నారు. తెలంగాణలో కొనసాగుతున్న సంక్షేమం, అభివృద్ధిని ఈ బహిరంగ సభ ద్వారా దేశానికి సందేశంగా ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అమలు చేయని, కనీసం అమలు చేయడానికి సాహసించని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేసి, విజయవంతం చేశారని, ఇదే స్ఫూర్తితో దేశం మొత్తం చేయలని బీఆర్ఎస్ ఆకాంక్ష అని అన్నారు. దేశంలో రైతు సర్కారే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందని వారు అన్నారు. బహిరంగ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు అన్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా భారత రాష్ట్ర సమితి పనిచేస్తుందని వారన్నారు. దేశంలో బిజెపి నిరంకుశ పాలనను ఎదుర్కోవడం ఒక భారత రాష్ట్ర సమితి, సీఎం కేసీఆర్ తో మాత్రమే సాధ్యమనివారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే భారత రాష్ట్ర సమితి దేశంలో అధికారంలోకి రావడంమె లక్ష్యం అన్నారు. జిల్లాలోని 589 గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.10 లక్షలు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రు.50 కోట్లు, మున్సిపాలిటీ లకు 30 కొట్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఅర్ కి ధన్యవాదాలు తెలిపారు.

**ఖమ్మంకు తీగల వంతెన మంజూరు పట్ల కేసీఅర్ కు క్షీరాభిషేకం.**

ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు నయాబజార్ లోని మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం రూ. 180 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు జారీ చేయడం పట్ల బీఆర్ఎస్ నగర కమిటీ అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఖమ్మం అభివృద్దే పరమావధిగా పని చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. గడచిన ఏడేళ్ళలో ఖమ్మం స్వరూపమే మారిపోయింది అని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి తన రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి శరత్, జ్యోతి రెడ్డి, నాయకులు తోట రామారావు, పొన్నం వెంకటేశ్వర్లు, శంషుద్దిన్, అశ్రీఫ్, కిషోర్ బాబు, టీఆర్ఎస్ కెవి నాయకులు పాల్వంచ కృష్ణ, ఇస్సాక్, షకీన, భాస్కర్ రావు, శోబారాణి, రమాదేవి తదితరులు ఉన్నారు.



# కలెక్టర్ ను కలిసి అభినందనలు తెలిపిన టీఎన్జీవోస్ నేతలు

(ఖమ్మం-విజయంన్యూస్)

సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నలుగురు ముఖ్యమంత్రుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వీ .పి .గౌతమ్ ని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ శుభాకాంక్షలు తెలిపారు. సమీకృత కార్యాలయాల సముదాయ కలెక్టరేట్ కు సీఎం కేసీఆర్ తో పాటుగా కేరళ సీఎం పినరయ్ విజయన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, చపంజాబ్ సీఎం భగవంత్ మాన్, చయూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ చే ప్రారంభోత్సవ%శీ% చేసుకొని నలుగురు ముఖ్యమంత్రుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ని కొత్త కలెక్టర్ కార్యాలయం లో గురువారం టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ కార్యదర్శి సాగర్ వారి కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ,మెమెంటో అందజేసి అభినందనలు తెలియజేశారు. ,ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ గారు మాట్లాడుతూ జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో నిధులు మంజూరుచేసి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పర్యవేక్షణలో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకున్న సమీకృత కలెక్టరేట్ లో నలుగురు ముఖ్యమంత్రుల సమక్షంలో బాధ్యతలు చేపట్టే అవకాశం జిల్లా కలెక్టర్ శ్రీ వీ పి గౌతమ్ కి దక్కటం వారి అదృష్టం అని పేర్కొన్నారు .సమీకృత కార్యాలయాల సముదాయం వలన అటు ప్రజలకు ఇటు ఉద్యోగులకు ఉపయోగకరం గా ఉంటుందని .వాటి నిర్మాణాల రూపకర్త ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారికి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియచేసినారు ..జిల్లా కలెక్టర్ గాబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అహర్నిశలు శ్రమిస్తూ ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సత్వరమే పరిష్కరించడం అభినందనీయం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఔదార్యం చూపుతూ,వారిని కుటుంబ సభ్యులుగా భావించి ఉద్యోగుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తున్న కలెక్టర్ వి.పి.గౌతమ్ కి జిల్లా టీఎన్జీవోస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను,అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ,ఉపాధ్యక్షులు మజీద్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,భాస్కర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,వైరా యూనిట్ ప్రెసిడెంట్ స్వప్న,జిల్లా ఉపాధ్యక్షురాలు శాంతకుమారి,ఫోరమ్ అధ్యక్షులు రుక్మరావు,ఫిరంగి శ్రీను,మురళి,జిల్లా,టౌన్కల్చరల్ స్పోర్ట్స్ సెక్రెటరీ లు బుద్దా రామకృష్ణ,ఆర్.ఎన్.ప్రసాద్,డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ. హకీమ్,ఉపేందర్,వెంకట్రావ్,సాధిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ఎంపీ నామ కృషి



**నెరవేరిన ఖమ్మం నగర వాసులు చిరకాల వాంఛ**

**మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు**

**దుర్గం చెరువు నమూనాలో కేబుల్ వంతెన నిర్మాణం**

**మున్నేరుపై బ్రిడ్జి కావాలనిపలుమార్లు సీఎం దృష్టికి తీసికెళ్లిన నామ**

**వివిధ అభివృద్ధి పనులకు నిధుల విడుదల పట్ల నామ హర్షం**

**కేసీఆర్ కు నామ ప్రత్యేక ధన్యవాదాలు**

**ఖమ్మం, జనవరి 19(విజయంన్యూస్) :**
ఎట్టకేలకు ఎంపీ నామ నాగేశ్వరరావు కృషితో ఖమ్మం నగరం, చుట్టుపక్కల మండలాల ప్రజల సుదీర్ఘ చిరకాల వాంఛ ఫలించింది. ఖమ్మం మున్నేరుపై కేబుల్ వంతెన నిర్మాణానికి రూ.180 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం తాజాగా పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎంపీ నామ గురువారం సంతోషం, హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేకించి, కృతజ్ఞతలు, ధన్యవాదాలు ప్రకటించారు. బ్రిటీష్ కాలం నాటి నయాబజార్ వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో ఎంపీ నామ పలుమార్లు సీఎం కేసీఆర్ ను, సంబంధిత మంత్రిని కలసి స్వయంగా విన్నవించగా గతంలోనే మున్నేరుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. తాజాగా ఖమ్మం బహిరంగ సభలో సీఎం కేసీఆర్ వంతెన మంజూరు విషయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.వేగంగా విస్తరిస్తున్న ఖమ్మం నగరాభివృద్ధిని, పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఈ వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాకుండా నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు కూడా ఇవ్వడం పట్ల ఎంపీ నామ హర్షం వ్యక్తం చేసి, సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. మున్నేరుపై కేబుల్ వంతెన నిర్మాణంతో ఖమ్మం మరింత అభివృద్ధిపథం లో పయనించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలకు కూడా చెక్ పెట్టగలుగుతామని అన్నారు. సీఎం వరాల జల్లు పట్ల ఖమ్మం నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని నామ తెలిపారు. బ్రిటీష్ కాలం నాటిది కావడంతో పాటు బ్రిడ్జి, రోడ్డు కూడా మరింత ఇరుకుగా ఉండడంతో తరచూ ట్రాఫిక్ స్తంభించి,రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయమై స్వయంగా కేసీఆర్ ను కలసి విన్నవించగా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని చెప్పి, ఈ రోజు అందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా విడుదల చేశారని చెప్పారు.హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నమూనాలో ఖమ్మం మున్నేరుపై కేబుల్ వంతెన నిర్మాణం జరుగుతుందని సీఎం చెప్పారని నామ పేర్కొన్నారు.

కేసీఆర్ కు నామ ప్రత్యేక ధన్యవాదాలు

అంతేకాకుండా జిల్లాలోని 589 గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున సీఎం ప్రత్యేక నిధి నుంచి మొత్తం రూ.58.90 కోట్లు మంజూరు చేయడంతో పాటు ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా , ఏదులాపురం, కల్లూరు, తల్లాడ మండల కేంద్రాలు, నేలకొండపల్లి మేజర్ పంచాయతీలకు ఒక్కొక్క దానికి రూ.10 కోట్ల చొప్పున మంజూరు చేయడం పట్ల నామ సంతోషం వ్యక్తం చేసి, సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా మధిర, వైరా, సత్తుపల్లి మున్సిపాలిటీ లకు కూడా రూ.30 కోట్లు చొప్పున రూ.90 కోట్లు , జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం పట్ల నామ హర్షం వ్యక్తం చేసి,ప్రజల తరపున సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు.

## 59వ డివిజన్ కార్పొరేటర్ కుమారుడు దౌర్జన్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ కన్నీరు పెట్టుకున్న బాధితుడు



(రఘునాథపాలెం/ఖమ్మం-విజయంన్యూస్)
59వ డివిజన్ కార్పోరేటర్ కుమారుడు చాలా దౌర్జన్యాలు చేస్తున్నారని బాధితుడు సెమ్మపర్తి నాగేశ్వరరావు ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధ్యుడు సెమ్మపర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ తను ఎస్టి (ఎరుకల) కులానికి చెందిన వాడిని దానవాయిగూడెం లో 5 సంవత్సరముల క్రితం సర్వే నెంబర్లు : 22, 23, 24, 25, 26, 27, 35, 36. పాలు నెంబర్ లో ఉన్న ప్లాటు నెం 1503లో గల స్థలమును కొనుక్కోవడం జరిగిందని అట్టి స్థలంలో ఇల్లు నిర్మించుకున్నాడని తెలిపాడు. కాగా ది. 10-01-2023 మధ్యాహ్నం 1 గంటల సమయంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డం భాను , గుద్దెల సురేష్ , మున్సిపల్ జవాన్ అని చెప్పి జెసిబి తీసుకువచ్చి నన్ను, నా కుటుంబ సభ్యులను బయటికి లాగి ఇల్లు కూలగొట్టబోగా అసలేం జరిగిందో అర్థం కాని పరిస్థితిలో నేను ఉన్నానని అన్నారు . బిఆర్ఎస్ నాయకులను ఎందుకు ఇల్లు కూలగొడుతున్నారు , ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించగా వారు కార్పొరేటర్కు ఫోన్ చేసి మాట్లాడమన్నారు . అనంతరం నేను కార్పొరేటర్ కుమారుడికి ఫోన్ చేయగా , తమ ఇంటికి రమ్మని . బిఆర్ఎస్ నాయకులకు చెబుతానని తెలిపాడు . ఆ తర్వాత నేను వారింటికి వెళ్ళి ఇల్లు కూలగొట్టడం ఏంటని అడుగగా కార్పొరేటర్ కుమారుడు బట్టపోతుల సతీష్ మరియు బిఆర్ఎస్ నాయకులు గంగిసర్ప కొండలు నాతో వారికి 2,70,000/- రూపాయలు ఇస్తే ఇంటి కూల్చివేతను ఆపుతామని , ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు . నేను అసలు డబ్బులు ఇవ్వలేనని , నిరుపేద గిరిజనుడవని వారికి చెప్పుకున్నాను . గిరిజనుడు అని కూడా చూడకుండా కించపరుస్తూ , గల్లా పట్టుకుని నెట్టినారు . 2 గంటల సమయంలో డబ్బులు ఇవ్వకుంటే నీ ఇల్లు కూలగొట్టడం ఖాయమన్నారు .11-01-2023 ఉదయం 5 గం?ల సమయంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డం భాను, గుద్దెల సురేష్ వచ్చి నా ఇంటిని కూల్చి వేయడంతో నేను, నా కుటుంబం రోడ్డున పడినట్లయ్యింది భారీగా నాకు ఆస్తి నష్టం జరిగింది . దీన్ని నేను వీడియో తీస్తుండగా వారందరూ నాపై దాడిచేసి నా ఫోను లాక్కోబోగా, నేను అడ్డుకున్నాను . ది.12-01-2023 నేను పోలీస్ కేసు పెడదామని వస్తుండగా, వారు నన్ను అడ్డుకొని చంపుతామని బెదిరించడంతో నేను . ది.13-01-2023న కేసు పెట్టడం జరిగింది . కేసు పెట్టిన అనంతరం ది. 14 -01- 2023న మున్సిపాలిటీ సిబ్బందితో నా స్థలంలో మొక్కలు నాటించి , చుట్టూ ఫెన్సింగ్ పెట్టించారు . ది. 17-01-2023న మున్సిపల్ వారు ఫోన్ చేసి నోటీసులు తీసుకోవాలని , లేనిచో పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించారు అని ఆరోపిచించారు . ఈ కార్యక్రమంలో బాధితుడు తండ్రి యల్లయ్య , తల్లి వెంకటమ్మ పాల్గొన్నారు .

## గ్రామీణ వైద్యుల నూతన సంవత్సరం క్యాలెండర్ అవిష్కరణ.



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజాసేవకులని, ఇంటిదగ్గర తక్షణ వైద్య సదుపాయం వారి వల్లే మనకు లభిస్తుందని వనజీవి రామయ్య తెలిపారు. గురువారం ఎస్సార్ కన్వర్షన్ హాల్లో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం 9వ వార్షికోత్సవ సమావేశం సంఘం అధ్యక్షులు షేక్ హసన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వనజీవి రామయ్య తో పాటు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. తొలుత వనజీవి రామయ్య మాట్లాడుతూ నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదరికం అనుభవిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామీణ వైద్యుల హక్కులు న్యాయపరమైన పని వాటిని నెరవేర్చాల్సిందేనని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీసు ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఏ ప్రభుత్వమైనా గ్రామీణ వైద్యుల న్యాయపరమైన హక్కుల ను కాపాడాలని కోరారు. తమ మద్దతు తెలంగాణ మైనార్టీ గ్రామీణ సంఘంకు ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ పేద ప్రజలకు నిజమైన వైద్య పరంగా సేవలందిస్తున్నది గ్రామీణ వైద్యులే అని తెలిపారు. తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం కు తమ మద్దతు ఉంటుందన్నారు. వనజీవి రామయ్య, తుంబురు దయాకర్ రెడ్డి, అఫ్జల్ హసన్ లు తమ ప్రసంగంలో సంఘం వ్యవస్థాపకులు షేక్. నజీరుద్దీన్ సంఘం బలోపేతం పై చేసిన కృషిని ప్రశంసిస్తూ, అభినందనలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశం సందర్భంగా హాజరైన పలువురు ప్రముఖ డాక్టర్లను, ముఖ్య అతిథులను తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్ బాబు, ఎండి .అన్వర్, వై .ప్రసాదరావు, వీరేందర్ చెట్టి, నైమా సుల్తానా, ఓమిని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, క్యూర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వై. పాషా, అభయ హాస్పిటల్ సిఇఓ కరీమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ (నేరడ), జిల్లా అధ్యక్షులు షేక్ హసన్, జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ జానిమియా, జిల్లా కోశాధికారి, షేక్ బాబుసాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసీం, షేక్ చాంద్ పాషా, జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ ఆషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మహ్మద్ సాహెబ్, ప్రచార కార్యదర్శులు షేక్ అమీర్, షేక్ షమి, షేక్ జాని(శ్రీరాంగిరి), కార్యదర్శులు షేక్ అబ్జల్, షేక్ మస్తాన్ పాషా, డివిజన్ అధ్యక్షులు షేక్ జానిమియా(మధిర), షేక్ రంజాన్ పాషా (పాలేరు ), షేక్ మౌలానా( భద్రాచలం ), షేక్ అఖిల్ అహ్మద్(ఇల్లందు), షేక్ పాషా (ఇల్లందు), షేక్ అజిముద్దీన్(కొత్తగూడెం), జిల్లా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు షేక్ అహ్మద్పాషా, షేక్ వలి (సత్తుపల్లి), షేక్ షాజహాన్ షేక్ నబి, షేక్ మన్సూర్ అలి, మహిమూద్ (గుండాల) , షేక్ బాజీ, షేక్ రబ్బాని, షేక్ అలీ , షేక్ నబీ , ఇషాక్ పాషా తదితరులు పాల్గొన్నారు .

